
## తాడిపత్రి పట్టణం 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లోపింఛను పంపిణీ



తాడిపత్రి, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగినది. వేకువ జాము నుండి సచివాలయ సిబ్బంది పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛను పంపిణీ కార్యక్రమం సజావుగా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి చెప్పిన మాట ప్రకారం వికలాంగులకు 6000 రూపాయలు మంచానికే పరిమితమైన పెన్షన్ లబ్ధిదారులకు అత్యధికంగా 15000 అందించడం జరుగుతున్నది వితంతువులకు వృద్ధులకు 4000 రూపాయలు అందించడం జరుగుతున్నది భారతదేశంలోనే అత్యధికంగా పింఛన్ ఇస్తున్న ప్రభుత్వంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వానికే ఆ ఘనత దక్కుతున్నది.
ఈ కార్యక్రమంలో 30వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మరియు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## వీరలక్ష్మిఅలంకరణలో దర్శనం ఇచ్చిన ఉద్భవ లక్ష్మీదేవి



ఉరవకొండ, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
జిల్లాలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన పెన్నాహోబిలంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ, ప్రాంతంలో ఉన్న ఉద్భవ లక్ష్మీదేవి ఆలయంలో, దసరా శరన్నవ రాత్రుల పురస్కరించుకొని, బుధవారం వీరలక్ష్మి 10వ రోజు అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. సుప్రభాత సేవలో భాగంగా తెల్లవారుజామున అమ్మ వారికి పుష్పాలతో, పట్టు వస్త్రాలతో, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చనలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలను, మహా మంగళ హారతి కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో
ఇంచార్జ్ ఈవో తిరుమలరెడ్డి, ప్రధాన అర్చకులు ద్వారకనాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, పాల్గొన్నారు.

## పండగ నెపంతో చట్ట వ్యతిరేక పనులు కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



శింగనమల, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
ఈ సందర్భంగా శింగనమల సిఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ
శింగనమల మండల గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు అలానే దసరా పండగ అనే నేపముతో పేకాట కోళ్ల పందాలు మటక లాంటి చట్ట వ్యతిరేకమైన పనులు ఎవరైనా నిర్వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు అలాగే వ్యసనాలకి పాల్పడితే కుటుంబాలు చిన్నాభిన్నమయితాయని అన్నారు మరియు సోషల్ మీడియా మాధ్యమాలలో రాజకీయాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు
పేకాట మటక కోళ్ల పందాలు అల్లర్లు గొడవలు లాంటివి చుట్టుపక్కల గ్రామాలలో జరుగుతున్న పక్షాన శింగనమల పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని శింగనమల సిఐ కౌలుట్లయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు

## సింగనమల నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



శింగనమల, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
సింగనమల నియోజకవర్గ ప్రజలకు,యావత్తు ప్రజానీకానికి,కూటమి ప్రభుత్వ నాయకులకు, అధికారులకు,జనసేన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,వీర మహిళలకు,అభిమానులకు ప్రతి ఒక్కరికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు మరియు యువనాయకుడు తోట రామ్మోహన్. శక్తి మరియు భక్తి యొక్క ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ప్రకాశాన్ని మరియు ఆనందాన్ని నెలకొల్పి అన్ని అడ్డంకులు తొలగి,విజయాలు చేకూరాలని, దుర్గామాత శుభాశీస్సులు అందరిపై కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తోట ఓబులేసు తెలియజేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధునికి పింఛన్ అందించిన: వీఆర్వో తాతయ్య



శింగనమల, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
గ్రామానికి చెందిన మంగళ చిదంబరప్ప రెండు రోజుల క్రితం కిందపడి అనారోగ్యానికి గురై అనంతపురంలో కుమారుని ఇంటి వద్ద ఉండగా అక్కడికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించి ఆ కుటుంబంలో పండుగ రోజు ఆనందంగా కుటుంబ సభ్యులతో గడపాలనే సంకల్పంతో శి%శీ% గమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు మండల తాహశీల్దార్, ఎంపీడీవో ఆదేశాల మేరకు పింఛన్ పంపిణీ చేసిన కుటుంబం అందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం మాకు ఎంత సంతోషాన్ని ఇచ్చింది ఎందుకంటే ప్రజల కోసం పనిచేసే అధికారులుగా మాకు అవకాశం కల్పించిన ప్రజలకు ఈ విధంగా సేవ చేసుకోవడం ఆనందాన్ని ఇస్తుందన్నారు

## తాడిపత్రి 33 వ వార్డు లో కౌన్సిలర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పింఛన్లను పంపిణి





తాడిపత్రి, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి గారి సూచనల మేరకు పట్టణంలోని నందలపాడు లో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, పెన్షన్లను సచివాల సిబ్బంది ద్వారా తెలుగుదేశం పార్టీ 33 వ వార్డు కౌన్సిలర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పింఛన్లను పంపిణి చేశారు. నందలపాడు లో మొత్తం 322 పెన్షన్లు. దానిలో వృద్ధాప్య వితంతు పెన్షన్ లు 245, 15000 రూపాయల ప్రకారం నలుగురు డిఎంహెచ్ఓ పెన్షన్లు, 58 వికలాంగుల పెన్షన్లు, మొత్తంగా రు 14,48,500 వారి ఇంటి వద్దకు సచివాల సిబ్బందితో కలిసి వెళ్లి పంపిణీ చేయడం జరిగినది అని కౌన్సిలర్ విజయ్ కుమార్ తెలిపారు. అలాగే నూతనంగా స్పోజ్ పెన్షన్ ఒకటి శాంక్షన్ అవ్వడం జరిగినది.. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ శబ్నం,, సిబ్బంది రామయ్య, కవిత, అపర్ణ, ఇజ్రాయిల్, రామాంజినేయులు, చంద్రమౌళి, పాల్గొన్నారు

## బిఎస్ఎన్ఎల్ 4జి నెట్వర్క్ సద్వినియోగం చేసుకోండి







- అపరిమిత ఇంటర్నెట్ అపారవేత కాలింగ్
- కేవలం 400 రూపాయలకే 4జి ఫైబర్ బ్రాండ్ ఎఫ్ హోమ్
- ఉత్తమ 4 జి నెట్వర్క్ సర్వీసెస్ ను అందిస్తున్న బిఎస్ఎన్ఎల్


అనంతపురం, అక్టోబర్ 1 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నందు బుధవారం రోజున బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ప్రారంభమై దాదాపుగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నందు సిల్వర్ జూబ్లీ వేడుకలను చేసుకోవడం జరిగింది. బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా ఫైబర్ బ్రాండ్ ఎఫ్ హోం ను (ఎఫ్ టి టి హెచ్) నెట్వర్క్ ను సర్వీస్ 400 ప్రణాళికను ప్రారంభించడం జరిగింది. కేవలం 400 రూపాయలకు ఫైబర్ టీవీ తో పాటు ఇంటర్నెట్ కూడా అందుబాటులో ఉంటుంది. అపరమితమైన ఇంటర్నెట్ తో పాటు అపరమిత కాలింగ్ మరియు టీవీ పాటలు కూడా రావడం జరుగుతుంది. వీటి యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే చాలామంది వినియోగదారులు టీవీ కూడా ఉంటే బాగుంటుందని అడిగే వారని బిఎస్ఎన్ఎల్ కస్టమర్ల కోరిక మేరకే బిఎస్ఎన్ఎల్ 4జి ఫైబర్ టీవీ నెట్వర్క్ ప్రారంభించడం జరిగింది. 400 రూపాయలు ప్లాన్ తో కేవలం 26 రూపాయల ఇంటర్నెట్ మరి అపరమిత కాలింగ్ తో పాటు 140 రూపాయలు టీవీ ఛానల్ వీక్షించవచ్చు. జిల్లాలో ఎవరైతే లోకల్ కేబుల్ ఆపరేటర్స్ అయితే ఉన్నారో అందరిని (టిప్)లు గా రిజిస్టర్ చేసుకుని ఇప్పటివరకు వాళ్లు ఏపీఎస్ఎఫ్ ఏమ్ కేబుల్ ద్వారా ఇచ్చినటువంటి కనెక్షన్లు బదలాయింపు చేస్తూ ఉన్నారు. ఆ ప్రక్రియ కూడా మొదలైంది. వాటికి కావాల్సిన ఎక్విప్మెంట్ కోసం లోకల్ కేబుల్ ఆపరేటర్లు కూడా పెట్టడం జరిగింది. అంతేకాకుండా గడచిన రెండు సంవత్సరాల కాలంలో జిల్లాలోని నెట్వర్క్ బాగా అందరికీ అందుబాటులో ఉంది. 2023 ప్రాంతంలో లోకల్ కేబుల్ ఆపరేటర్స్ అంతా పూర్తి అనుభవం కలిగే వారే ఉన్నారు. అప్పటిలో నెట్వర్క్ లో అంతరాలు కూడా ఉండేటివి కానీ ఇప్పుడు నిరంతరం హై స్పీడ్ ఇంటర్నెట్ ఉండేటట్లు ఉత్తమ ప్రమాణాలతో కూడిన వినియోగదారులందరికి అందుబాటులో నెట్వర్క్ కలిగి ఉంది. దానికి కావాల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగిన కూడా బిఎస్ఎన్ఎల్ 4జి ఫైబర్ నెట్వర్క్ ను ప్రారంభించడం జరిగింది. దాన్నే (ఓటి) అని అంటారు. అంటే మనకు అనంతపురం నుంచి కరెక్టివిటీ ఆరు దిశల్లో ఉంటుంది. ఇందులో ఏ ఒక్క కక్టివిటీ కట్ అయిన మిగతా 5 కనెక్టివిటీలు సమర్థవంతంగా పనిచేస్తాయి. (మాణిక్ క్రూమెంట్) ప్రారంభించడం జరిగింది. దీనివల్ల ఉపయోగమేమిటంటే ఇంటర్నెట్లో స్పీడ్ పెరగడమే కాకుండా కనెక్టివిటీ కూడా పెరిగింది. దీనివల్ల ఎక్కడా కూడా ఎఫ్ టి టి హెచ్ కు అంతరాయం కలగలేదు.( ఓటి) సర్వీస్ కు చూసుకుంటే జిల్లాలో ప్రారంభించడం జరిగింది. కొన్ని కొన్ని సాంకేతిక కారణాలు ఉన్నప్పటికీ వాటిని ఒక్కొక్కటిగా అందుబాటులోకి చేస్తూనే ఉన్నాము. దీనివల్ల ఏంటంటే డౌన్లోడ్ స్పీడ్ పెరగడమే కాకుండా రోజుకు (20 టేరా ఫర్ దే) జిల్లా మొత్తం ఉపయోగించే వాళ్ళను బట్టి డేటా వాల్యూం నిర్ణయించబడుతుంది. 20 టేరా బైట్స్ వినియోగదారులకు అందించే ఈ సర్వీసెస్లో ఏవైనా సాంకేతిక కారణాలు ఉన్న ఒక్కొక్కటిగా పునర్ధరించుకుంటూ పోతూనే ఉన్నామని బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న అందరికీ అందుబాటులో సరసమైన రీఛార్జ్ ప్లాన్ ధరలతో వినియోగదారులకు అందించేందుకు బిఎస్ఎన్ఎల్ సిద్ధంగా ఉందని ప్రతి ఒక్కరు 4జి నెట్వర్క్ ను సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలని బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ షేక్ మజీబ్ తెలియజేశారు

## ఆత్మకూరులో సూపర్ జిఎస్టిపై ర్యాలీ



ఆత్మకూరు, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రం నందు ఈరోజు సూపర్ జీఎస్టీ అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించి ప్రజలకు సంతోషాన్ని నింపినందుకు ఈరోజు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మండల అధికారులు కూటమి పార్టీల నాయకులు హాజరై రైతాంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్ డి ఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడానికి మండల కేంద్రంలో బ్యానర్ లను ప్రదర్శించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బోయగంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మాజీ కన్వీనర్ సూర్యనారాయణ, పి.యాలేరు సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి,అంకే ఆనంద్, మంగళ ఆనంద్, అక్కులన్న,మూడిండ్ల ఆదెప్ప, చికెన్ వల్లి సుధాకర్, మండల తహసిల్దార్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది , హౌసింగ్ విద్యాశాఖ, వెలుగు మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు హాజరై రైతుల ట్రాక్టర్లతో మండల ప్రజలతో కలసి ప్రధాన వీధులలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## సింగనమల క్రాస్ లో బాటసారులకు త్రాగునీరు ప్రారంభించిన ఎంపీడీవో భాస్కర్ రాయల్



శింగనమల, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
సింగనమల మండలం సింగనమల క్రాస్ లో బాటసారులకు త్రాగునీరు ప్రారంభించిన సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగనమలక్రాస్ లో బాటసారిలకు త్రాగునీరు ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరమని ఈరోజు లక్ష రూపాయలు ఖర్చుతో బోరు వేయించి బాటసారిలకు మరో కొమ్మ ప్రజలకు తాగునీరు అందించినట్లు సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ తెలిపారు
అలానే సుధీర ప్రాంతాల నుంచి ప్రయాణిస్తూ వస్తున్న భారీ వాహనాలు వాహనదారులు ఇక్కడ ఒక పది నిమిషాలు నిలబడి నీరు తాగి ప్రయాణించడం వల్ల ప్రమాదాలు గురికాకుండా ప్రయాణం సురక్షితంగా జరుగుతుందని అన్నారు అలానే నీరు త్రాగడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు అలానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పశువులకు పక్షులకు ఉపయోగపడేలా ఒక తొట్టి నిర్మాణం జరుపుతామని సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ అన్నారు అనంతరం టిడిపి సీనియర్ టిడిపి నాయకులు సి వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల కోసం అహర్నిశల కృషిపడుతున్న సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు బాటసారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో శుభసూచకమని అన్నారు సింగనమల క్రాస్ లో ప్రయాణికులకు ఈ త్రాగినీరు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు

## ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



కూడేరు, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను కూడేరు మండల పరిధిలోని చోళ సముద్రం పంచాయతీ జయపురం గ్రామం నందు బుధవారం రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ గ్రామ సచివాల సిబ్బంది ఉదయం 6 గంటలకే ఇల్లు ఇల్లు తిరుగుతూ లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ సునీత



కూడేరు, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలం ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ సూచన మేరకు గ్రామ సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ సునీత ఉదయం 6 గంటలకే ఇల్లు ఇల్లు తిరుగుతూ లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు

## టీ యన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్



శింగనమల, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
శింగనమల లో బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు వెస్ట్ నరసాపురం పంచాయతీ గురుగుంట్ల గ్రామం లో వృద్దులకు పింఛన్ పంపిణీ చేస్తున్న సమయంలో వృద్దులు, దివ్యాంగులకు. పండుగ.పింఛన్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శింగనమల యం ల్ ఎ బండారు శ్రావణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగులు టీడీపీ నాయకులు లింగామయ్య, శివయ్య, ఈశ్వరయ్య, మారుతీ,రామ మూర్తి, భూషణ, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు

## టీ యన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్



శింగనమల, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
శింగనమల లో బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు వెస్ట్ నరసాపురం పంచాయతీ గురుగుంట్ల గ్రామం లో వృద్దులకు పింఛన్ పంపిణీ చేస్తున్న సమయంలో వృద్దులు, దివ్యాంగులకు. పండుగ.పింఛన్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శింగనమల యం ల్ ఎ బండారు శ్రావణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగులు టీడీపీ నాయకులు లింగామయ్య, శివయ్య, ఈశ్వరయ్య, మారుతీ,రామ మూర్తి, భూషణ, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు

## గుమ్మేపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం



శింగనమల, అక్టోబర్ 1 (అనంత ప్రభ )
అనంతపురం జిల్లా, సింగనమల నియోజకవర్గ గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ మరియు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సూచనల మేరకు, పింఛన్ల పంపిణి సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామపంచాయతీలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పింఛన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లి మంచి మనసుతో ఒకటవ తారీకే ఉదయం 7 గంటలకే పింఛన్లు పంపించేసే కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శ్రీనివాసులు నవీన్ తెలుగుదేశం నాయకులు డేగల శ్రీనివాసులు గుమ్మేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బాలిరెడ్డి మల్లికార్జున తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.